## మల్కాజిగిరి రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 21: మల్కాజిగిరి రైల్వే స్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని ట్రావెల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూర్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్‌లో రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ రమేశ్‌ను కలిసి మల్కాజిగిరిలో అన్ని రైళ్లను ఆపాలని ప్రధాన కార్యదర్శి నూర్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు భాగ్యం, ఏ సీఎం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో విద్యార్థుల ప్రతిభ

మేడ్చల్, ఫిబ్రవరి 21: వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ నెల 19, 20 తేదీల్లో ఆదిలాబాద్‌లోని ప్రియదర్శిని స్టేడియంలో ఖేలో ఇండియా మహిళల రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. ఈపోటీల్లో హరిణి 65కిల విభాగంలో స్వర్ణం, నేహశ్రీక 60కిలోల విభాగంలో రజతం, మహేశ్వరీ ఏఐఎంఎల్ 50 కిలో విభాగంలో రజత పతకం సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థినులను కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీలత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్‌రెడ్డి, పీఆర్వో రవి సుధాకర్, పీడీ వెంకట నారాయణ ప్రత్యేకంగా అభినందించారు.

## మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్



రసాయన శాస్త్రం అధ్యాపకురాలు అనితకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించడం గర్వకారణమని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట)ప్రిన్సిపాల్ డాక్టర్ ఇశ్రత్ అన్నారు. డాక్టరేట్ పొందిన అధ్యాపకురాలు అనితను కళాశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు అభినందించి ఆత్మీయ సన్మానం చేశారు. అనిత 'ఇంప్యూరిటీ ప్రొఫైలింగ్ అండ్ స్టెబిలిటీ ఇండికేషన్ మెథడ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్ బై ఆర్పి – హెచ్‌పీఎల్‌సీ, యూపీఎల్‌సీ అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయశాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న సునీత పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఆమెకు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. – శామీర్‌పేట్, ఫిబ్రవరి 21

## విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధనలపై దృష్టి సారించాలి



సదస్సు బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ రామస్వామిరెడ్డి తదితరులు

మేడ్చల్, ఫిబ్రవరి 21:అధ్యాపకులు, విద్యార్థులు నాణ్యమైన పరిశోధనలపై దృష్టి సారించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్‌లో కృత్రిమ మేధ, నిర్వహణీయ అభివృద్ధి, నిర్వహణీయ పదార్థాల ఉత్పాదన పద్ధతులు అన్న అంశాల ఇతివృత్తంతో ఐసీపీఎంఎస్‌డీ, ఐసీఎస్ఎంఎంఐ 2025పేరిట రెండు రోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సును శుక్రవారం ప్రారంభించారు. మల్లా రెడ్డి విద్యాసంస్థల సంచాలకురాలు శాలినిరెడ్డి, సమన్వయకర్త డాక్టర్ శ్రీధర్ బాబు, స్ప్రింగర్ నేచర్ సహాయ సంపాదకురాలు డాక్టర్ ప్రియా వ్యాస్, చిత్కార విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్య జితేంద్ర కుమార్, ప్రముఖ బహుళ జాతీయ సంస్థ అమెజాన్ కు చెందిన అనిల్, బ్రాడ్రిడ్జ్ అధికారి శ్రీవాణి, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగ ఆచార్యులు డాక్టర్ నాగేంద్ర కుమార్, విశ్రాంత ఆచార్యులు డాక్టర్ ఏ సీ నారాయణ, డీన్ లు, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంధురాలికి ఆర్థిక సాయం



ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలను అత్యవసర సమయంలో ఆదుకోవడమే లక్ష్యంగా తమ సంస్థ నిరంతరం కృషి చేస్తున్నట్లు సన్‌రైజ్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి మోపర్తి శ్రీకాంత్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని సన్‌రైజ్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో నల్లగొండ జిల్లా చందంపేట మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన అంధురాలు అయినా సీహెచ్.పున్నమ్మకు గర్భసంచిలో గడ్డలతో ఆపరేషన్ చేసి తొలగించాలని వైద్యులు సూచించారు. ఆమె నిరుపేద కావడంతో పాటు కొడుకు అంధుడు కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం ట్రస్ట్ దృష్టికి రావడంతో ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయంగా రూ.20వేల విలువ గల చెక్కును శుక్రవారం అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు వై .సుందర్ రావు, ఆల్వా వీరారెడ్డి, ఎల్లప్ప, రామయ్య, కృష్ణ, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. – ఘట్‌కేసర్, ఫిబ్రవరి 21

## ఘనంగా మాతృభాషా దినోత్సవం

ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా జరిగింది. కుమారి గాత్రిని మాతృభాష గొప్పదనంపై గీతాన్ని ఆలపించారు. కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ..భాషా వైవిధ్య పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. మాతృభాషతో ఉపాధి అవకాశాలు అనే అంశంపై వివరించారు. కార్యక్రమంలో ఆంగ్ల సహ ఆచార్యులు డా.జి.తిరుపతయ్య, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్,డా.సీహెచ్.సత్యనారాయణ, డా.ఎన్. రాజశ్రీ, డా.ఎస్.యమున, డా.వి.చంద్రకళ, మమత, తెలుగు అధ్యాపకులు పి.ధనలక్ష్మి పాల్గొన్నారు. – రామంతాపూర్, ఫిబ్రవరి 21



# నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



బోయిన్పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో నీటి సమస్యలపై అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి

మల్కాజ్గిరి ఫిబ్రవరి 21: రానున్న ఎండాకాలంలో ప్రజలకు నీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోయినపల్లిలోని క్యాంపు కార్యాలయంలో నీటి సమస్యలపై వాటర్‌వర్క్స్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న నీటి సమస్యలను అధికారులు పరిష్కరించాలన్నారు. కౌకుర్లోని రాజీవ్‌గృహకల్ప సముదాయంలో దాదాపు 20ఏండ్ల నుంచి తాగునీటి కనెక్షన్లు ఇవ్వడంలో మీనమేషాలు లెక్కిస్తూ, అక్రమ నీటి వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న స్థానిక హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజర్ మల్లిఖార్జున్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కోసం కాకుండా రాజకీయ నాయకుల కోసం పని చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని, జీ.ఎం సునీల్ సమక్షంలోనే అన్నారు. కనీసం ఇప్పుడైనా లీకేజీని అరికట్టాలన్నారు. కౌకూర్ ప్రాంతంలోని జనప్రియా ఆర్కేడ్ అపార్టుమెంటులో నివాసముంటున్న 600 కుటుంబాల నుంచి ఒక కోటి ఎనభై అయిదు లక్షలు డిపాజిట్ కట్టించుకుని నామ మాత్రంగా కేవలం నాలుగు నెలలు తాగునీటి సరఫరా చేసి సాంకేతిక కారణాలు చూపుతూ, నీటి సరఫరాను నిలిపివేయడం ఏంటని ప్రశ్నించారు. ఎండాకాలం వచ్చేలోపు నీటి సరఫరాను పునరుద్ధరించాలని జీ.ఎంను కోరారు. మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు జీ. ఏ.సి కాలనీల సమస్యను వెంటనే పరిష్కరించాలని, ధర్మారెడ్డి కాలనీ ఫేజ్ 2 కు కొత్తలైన్లు వేసి వీలైనంత త్వరగా కనెక్షన్లు ఇవ్వాలని, లక్ష్మమ్మ ఎంక్లెవ్ నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వాటర్ వర్క్స్ జీ.ఎం సునీల్, డీ.జి.ఎంలు సాంబయ్య, ఆశ్రిత, రాజు, మేనేజర్లు నవీన్, మల్లిఖార్జున్, తేజస్విని, సృజయి, కార్పొరేటర్లు విజయశాంతి రెడ్డి, సునీత యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

**రంజాన్ ప్రార్థనలకు పూర్తి ఏర్పాట్లు**

రంజాన్ పండగ మాసంలో మైనార్టీ సోదరులు ప్రార్థనల కోసం పూర్తి ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోయిన్పల్లి లోని క్యాంపు కార్యాలయంలో మైనారిటీ సోదరులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. గత వారం సచివాలయంలో ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో జరిగిన రంజాన్ సమీక్ష సమావేశంలో ఓల్డ్ సిటీ మాదిరిగానే మిగతా ప్రాంతాల్లో కూడా రంజాన్ మాసంలో రాత్రి సమయాల్లో ముస్లింల కొరకు షాపింగ్ సముదాయాలను తెరచి ఉంచాలని మంత్రిని కోరమన్నారు. కార్యక్రమంలో ఉస్మాన్, మొసీన్, జావెద్, జియా ఉద్దీన్, వంశీ, లక్ష్మణ్, యాదవ్ తదితరులు ఉన్నారు

**నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి**

నేరేడ్‌మెట్:గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, గౌతమ్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు శుక్రవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ అధికారులతో వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని సమీక్ష సమావేశం నిర్వహించారు. వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ సునీల్, డి జి ఎం ఆశ్రిత, మేనేజర్ నవీన్, కార్పొరేటర్ సునీత రాము, మాజీ కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, నాయకులు పాల్గొన్నారు.

## కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్‌కు చెందిన సోనియాగాంధీనగర్ ఫేజ్3 సంక్షేమ సంఘం నూతన కమిటి సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి కాలనీలోని సమస్యలను వివరించిన అనంతరం ఆయనను సన్మానించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నల్లోల కనకయ్య, మాదాసు చంద్రం, కోశాధికారి చరక వెంకటేశ్, ఉపాధ్యక్షులు ఆకుల సంతోష్, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. – చర్లపల్లి, ఫిబ్రవరి 21

## పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం

**జిల్లా కలెక్టర్ గౌతమ్**



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 21:పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పా టు చేసి విద్యార్థులకు భాషా గణిత సామర్థ్యాల పెంపునకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. (ఎఫ్ఎల్ఎన్) ఫండమెంటల్ లిటరసీ, న్యూమరాసి(ప్రాథమిక స్థాయి విద్యార్థులకు భాషా గణిత సామర్థ్యాల సాధన)లో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాబ్ల ద్వారా పైలెట్ ప్రాజెక్టుపై శుక్రవారం రాష్ట్రంలో ఎంపిక చేసిన 6 జిల్లాల కలెక్టర్లతో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో చేపట్టనున్న ఈ పైలెట్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్లను, ఇతర మౌలిక సదుపాయాలతో విద్యాశాఖ అందజేసే(ఎఫ్ఎల్ఎన్) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ద్వారా పాఠశాలలో భాషా గణిత సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ఈ ప్రత్యేకమైన టూల్ ద్వారా విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించే దిశగా ప్రాజెక్టు విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఇప్పటికే కంప్యూటర్లు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో వెంటనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని, మరిన్ని పాఠశాలల్లో కూడా మౌలిక వసతులు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వివరించారు. డీఈఓ విజయకుమారి, జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# కుల గణనను వంద శాతం పూర్తి చేయాలి

- **రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషన్ సభ్యురాలు ఆర్.బాల లక్ష్మి**



పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో కులగణన అధికారులు,సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బీసీ కమిషన్ మెంబర్ ఆర్.బాలలక్ష్మి



ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతున్న బీసీ వెల్ఫేర్ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి, అధికారులు

పోచారం/ఘట్‌కేసర్/రామంతాపూర్,ఫిబ్రవరి21: ప్రభుత్వం మరోసారి చేపట్టిన కుల గణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించి వంద శాతం పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషన్ సభ్యురాలు ఆర్.బాలలక్ష్మి సూచించారు. శుక్రవారం పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులు,సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. గతంలో కులగణను నిరాకరించిన ప్రజలు ప్రభుత్వం మరోసారి ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని వివరాలు అందించాలని కోరారు. డోర్ లాక్ ఉన్న ఇండ్లలో మళ్లీ సర్వే నిర్వహించాలని ఆమె ఎన్యూమేరేటర్లు,సూపర్‌వైజర్లను కోరారు. కులగణ సర్వే చేయించుకోవాలనుకున్న ప్రజలు మున్సిపాలిటీ కార్యాలయానికి వచ్చి తమ దరఖాస్తులను కార్యాలయంలో ఉన్న ప్రత్యేక కౌంటర్లలో ఇవ్వవల్సిందిగా తెలియజేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలో మైక్‌ల ద్వార ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు.

– రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషన్ మెంబర్ ఆర్.బాలలక్ష్మి పోచారం మున్సిపాలిటీ కులగణనలో పాల్గొన్నారు. మున్సిపాలిటీ మేనేజర్ నిర్మల, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వాణి, ఆర్.ఐ సాయిరాజ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేశ్ గౌడ్, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

**'కుల గణన'ను విజయవంతం చేయాలి**

ఘట్‌కేసర్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో 100% ప్రజలు పాల్గొని ప్రభుత్వ పథకాలను పొందాలని బీసీ వెల్ఫేర్ కమిషన్ మెంబర్ ఆర్.బాలలక్ష్మి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో కొంతమంది నమోదు చేసుకోలేనందున మరల ఈనెల 16 నుంచి 28వ తేదీ వరకు మరొక అవకాశాన్ని సుప్రీంకోర్టు ఉత్తర్వుల ద్వారా కల్పించినట్లు తెలిపారు.

**బీసీ కులగణన సర్వేలో అందరు పాల్గొనాలి**

రామంతాపూర్: కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించడానికి హబ్సిగూడ డివిజన్‌లోని వెంకటరెడ్డినగర్ కామాక్షిపురం, వాసవినగర్ తదితర ప్రాంతాల్లో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ పర్యటించారు. ఇంటింటికి వెళ్లి కుల గణనపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మొదటిది వార్డు ఆఫీసులో, రెండవది టోల్ ఫ్రీ నంబర్ 040–21111111, మూడోది వెబ్ సైట్ ద్వారా ఫామ్ డౌన్లోడ్ చేసుకుని వివరాలు నింపి సంబంధిత వార్డ్ ఆఫీసులో ఇవ్వొచ్చన్నారు. బీసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, రిసోర్స్ పర్సన్స్ పద్మ, రాధ, గీత, నాగలక్ష్మి, మాధవి, కోఆర్డినేటర్స్ గా కనకయ్య, ఎ.అరుణ్‌పటేల్, శ్రీనివాసచారి, మురళికృష్ణ, బాలయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి : ఏసీపీ

మల్కాజిగిరి, ఫిబ్రవరి 21:విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఏసీపీ రమేశ్ అన్నారు. శుక్రవారం మల్కాజిగిరిలోని ప్రభుత్వ స్కూల్లో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తాసీల్దార్ కార్యాలయం తనిఖీ

శామీర్‌పేట: శామీర్‌పేట తాసీల్దారు కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి సందర్శించారు. రెవెన్యూ రికార్డులను తనిఖీ చేశారు. తాసీల్దారు యాదిరెడ్డి రికార్డుల వివరాలను వివరించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ రికార్డ్ రూమ్‌లను పరిశీలించారు. తనిఖీ సమయంలో ఈడీఎం.శ్రవణ్, డిప్యూటీ సంయుక్త తదితరులు ఉన్నారు.

## ఉద్యమాన్ని కొనసాగిస్తాం..



ఘట్‌కేసర్ పట్టణంలోని గురుకుల్ విద్యాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పూర్వ వైభవం కల్పించే వరకు ఉత్తరాల ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ తెలిపారు. గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఉత్తరాల ఉద్యమంలో భాగంగా పట్టణానికి చెందిన కొమ్మిడి మహిపాల్ రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించి సీఎం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఉత్తరాలను స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించారు. నాయకులు మామిళ్ల ముత్యాలు యాదవ్, రాధాకృష్ణ, శ్రీనివాస్, కొత్త కొండ వెంకటేశ్, ఆంజనేయులు, బచ్చు నగేశ్, కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, కేఫా తదితరులు పాల్గొన్నారు. –ఘట్‌కేసర్, ఫిబ్రవరి 21

## అనుమతి లేని పాఠశాలలపై చర్యలు : ఎంఈఓ



మల్కాజిగిరి సర్కిల్ సాయినాథపురంలోని ప్రైవేట్ పాఠశాలను సీజ్ చేస్తున్న ఎంఈఓ సురేశ్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 21:అనుమతి లేని పాఠశాలలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి ఎంఈఓ సురేశ్ అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్ సాయినాథపురంలోని అనుమతిలేని ప్రైవేట్ పాఠశాలను ఎంఈవో సీజ్ చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలతో పాఠశాలలో చేర్పించేటప్పుడు పాఠశాలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నయా ?లేదా? తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, టీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివానంద్, హరి, సంజయ్, భరత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరి ఎంఈవో వివరణ..**

ఈ శ్రీచైతన్య పాఠశాలకు ఎటువంటి అనుమతులు లేవని, యాజమాన్యం యథేచ్ఛగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ పాఠశాలలో 2025 విద్య సంవత్సరానికి విద్యార్థులను తల్లిదండ్రులు చేర్పవద్దని వారు సూచించారు. ఈ పాఠశాలపై పైస్థాయి అధికారులకు నివేదికను ఇస్తామని వారు తెలిపారు.

## ప్రియాంకగాంధీకి విద్యార్థుల పోస్ట్ కార్డులు



రాష్ట్ర వ్యాప్తింగా ఉధృతం అవుతున్న పోస్ట్‌కార్డ్‌ల మూమెంట్ మాకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారంటూ విద్యార్థినుల నినాదాలు శుక్రవారం హబ్సిగూడ హైదరాబాద్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు ప్రియాంకగాంధీకి పోస్ట్ కార్డులు రాశారు. సరూర్‌నగర్ యూత్ డిక్లరేషన్‌లో 18ఏండ్లు నిండిన విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి 14నెలలు అయిన ఇప్పటికీ స్కూటీ హామీని నిలబెట్టుకోలేదన్నారు. కావున మాకు వెంటనే స్కూటీని ఇవ్వాలని విద్యార్థినులు సామూహికంగా పోస్ట్‌కార్డులు రాశారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. – రామంతాపూర్, ఫిబ్రవరి 21

## మానవాళి విముక్తికి సోషలిజమే మార్గం

కేసర, ఫిబ్రవరి 21: మానవాళి విముక్తికి సోషలిజమే ప్రధాన మార్గమని సీపీఎం సీనియర్ నాయకులు చింతల యాదయ్య మండల కార్యదర్శి ఎన్.సబిత అన్నారు . ఘట్‌కేసర్ పట్టణంలోని సిఐటీయూ కార్యాలయంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. 1848 ఫిబ్రవరి 21న మొదటిసారి కమ్యూనిస్టు ప్రణాళిక విడుదలైన సందర్భాన్ని పురస్కరించుకొని 2020 నుంచి రెడ్ బుక్స్‌డే కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. 2023 నుంచి సీపీఎం శ్రేణులు కూడా ఇందులో ప్రత్యక్షంగా పాల్గొంటూ అధ్యయనం చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని చెప్పారు. మోదీ ప్రభుత్వం యువతను మోసం చేసిందని, ప్రైవేటు కార్పొరేటర్లకు పత్తాసు పలుకుతూ దేశాన్ని తాకట్టు పెడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు చంద్రమోహన్ కడమంచి యాదగిరి, వరికుప్పల రాములు, శివారెడ్డి, వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ సీఐటీయూ కార్యాలయంలో రెడ్ బుక్ డే పాటిస్తున్న సీపీఎం నాయకులు

## జల మండలి ఎండీని కలిసిన ఎమ్మెల్యే



జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డిని శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో పరిష్కారించాల్సిన డ్రైనేజీ వ్యవస్థ, వాటర్‌వర్క్స్, అభివృద్ధి పనులకు నిధుల మంజూరుపై చర్చించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని ఎండీ వివరించినట్లు తెలిపారు. మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్ బీఆర్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, భైరీ నవీన్ గౌడ్, నేమూరీ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. – రామంతాపూర్,ఫిబ్రవరి 21

## ఎమ్మెల్యేను కలిసిన నూతన కార్యవర్గం

మల్లాపూర్, ఫిబ్రవరి 21: చర్లపల్లి డివిజన్ సోనియాగాంధీనగర్ కాలనీ ఫేస్–3 నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం ఏఎస్‌రావునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని నూతన కార్యవర్గ సభ్యులకు తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్, నూతన అధ్యక్షుడు, ఎం.కనకయ్య, కార్యదర్శి ఎం.చంద్రం, కోశాధికారి సీహెచ్.వెంకటేశ్, ఉపాధ్యక్షుడు ఎ.సంతోశ్, సంయుక్త కార్యదర్శి వి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## చిలుకానగర్ అభివృద్ధికి నిధుల మంజూరు



రామంతాపూర్, ఫిబ్రవరి 21 : చిలుకానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయని డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ అన్నారు. డివిజన్‌కు వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన మేయర్ గద్వాల విజయలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్‌కు రూ.6కోట్ల నిధులు మంజూరు చేసిన గద్వాల్ విజయలక్ష్మికి, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.చిల్కానగర్ చౌరస్తా వివేకానంద విగ్రహం నుంచి కావేరినగర్ కల్వర్టు వరకు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్‌లైన్ కొరకు రూ.6కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. చిలుకానగర్ డివిజన్ ప్రధాన రహదారి వివేకానంద విగ్రహం నుంచి కావేరినగర్ కల్వర్టు వరకు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్‌లైన్ బాగ దెబ్బతిన్నదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## బకాయిదారుల కనెక్షన్లకు సరఫరా నిలిపివేత

మేడ్చల్, ఫిబ్రవరి 21: విద్యుత్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్‌అలీ ఆదేశాల మేరకు శుక్రవారం మేడ్చల్ ఏడీఈ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ రాజమల్లేశం ఆధ్వర్యంలో కరెంట్ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అన్ని కాలనీలు, గ్రామాలలో విద్యుత్ బకాయిదారుల కనెక్షన్లకు సరఫరా నిలిపివేశారు. ఏడీఈ మాట్లాడుతూ.. ఇకపై విద్యుత్ బకాయిదారులను సులువుగా గుర్తించి వెంటనే కరెంట్ సరఫరా నిలిపేయడానికి టీజీఎస్‌పీడీసీఎల్ సిబ్బందికి ఎస్ఏఎస్ఏ యాప్ సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. ఎవరైనా అక్రమంగా విద్యుత్‌ను వాడుకుంటే గుర్తించి కేసులు పెట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. కరెంట్ బిల్లులను సకాలంలో చెల్లించి, నిరంతరాయ సరఫరాకు సహకారం అందించాలని ఆయన కోరారు.

**విద్యుత్ ఉండని ప్రాంతాలు**

బోడుప్పల్, ఫిబ్రవరి 21:బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని వివేకానంద నగర్, సరస్వతీ నగర్ ఫీడర్ల పరిధిలో తలెత్తిన సమస్యను పరిష్కరించడానికి ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మణికంఠనగర్, నందనగర్ కాలనీ, లక్ష్మీనగర్, లెక్చరర్స్‌కాలనీ, ఐఏసిటీ కాలనీ, నగర్‌కాలనీ, అశోక్‌నగర్ గ్రీన్ సిటీ కాలనీ, అనగాపురి, సాయిరాం నగర్ సరస్వతీ నగర్, ఉదయనగర్, అశోక్ నగర్, శ్రీనగర్ కాలనీ, విజయపురి నగర్ కాలనీలో తదితర కాలనీలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని బోడుప్పల్ ఏఈ వేణుగోపాల్ తెలిపారు.

## సురక్షిత గ్రామాలపై సదస్సు

కీసర, ఫిబ్రవరి 21:బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణాలేని గ్రామాలే సురక్షిత గ్రామాలని గో ఇండియా ట్రస్టు ప్రతినిధి ఎ.వెంకటేశ్ తెలిపారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధి తిమ్మాయిపల్లిలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాల, వార్డు కార్యాలయంలో సురక్షిత గ్రామంపై నిర్వహించిన అవగాహన సదస్సులో విద్యార్థులు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. బయటి వాళ్లు నమ్మించి మోసం చేసి అమ్మాయిలు, మహిళలనుఅక్రమ రవాణా చేసి వ్యభిచార గృహాల్లోకి అమ్మేస్తున్నారని, అబ్బాయిలను కర్మగారాలు, బాలకార్మికులుగా మారుస్తున్నారన్నారు. ఆపత్కాలంలో 100, 1098, 181, 18004198 588 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. మాజీ సర్పంచ్ పెంటయ్య, ఇన్చార్జి కార్యదర్శి సురేశ్‌రెడ్డి, సంస్థసభ్యులు నవీన్,పూర్ణ,రాణీ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The general public are hereby informed that M/s. N & N Industries being rep. by its Proprietrix Mrs. Yadugani Neeraja W/o. Mr. Y. Nagender is proposing to mortgage the below mentioned property in favour of my client M/s. Bank of India having one of its offices at Kompally, Hyderabad in order to avail a loan facility. It is represented that, the original link document pertaining to the said property i.e., Gift Settlement Deed No. 7634/1998 dated 24.11.1998 is not available for the custody of the Bank, since the same was lost beyond trace. Therefore, this notice is caused calling for any claims, objections whatsoever in this regard. In the event of any such claim/objection etc., they may contact the undersigned in the below mentioned address with all relevant documents within (7) days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage, treating that no claims, objections or disputes on the said property.

**Schedule of Property**

All that the land admeasuring Ac. 2-00 Gts., in Survey No. 79 of Rangapuram Bommala Ramaram Mandal, Nalgonda District and bounded by: North: Land of M. Sugunamma, South: Settlor's Land (Marri Sanjeeva Reddy) East: Land of N. Yellaiah, West: Land of P. Yellaiah

Sd/- **ADURTHI VENKATA APPA RAO**
**M.Com., B.L., LL.M., PGDCL&IPR**
Advocate & Corporate Consultant
"PRAGNA" Centre for Legal Aid & Family Counselling Sree Nivaasam, Sai Enclave, YAPRAL, Secunderabad - 500087
**Mob: 9989011245**